ఉద్యోగులకు మట్టి ప్రమిదల పంపిణీ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఉద్యోగులకు, సిబ్బందికి మట్టి ప్రమిదలను అందజేశారు. అమీర్‌పేట స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లోని హెచ్ఎండీఏ కార్యాలయంలో ఉద్యోగులకు ప్రమిదలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేఎంసీ శ్రీవత్స కోట, సలహాదారు బ్రిగేడియర్ సోమశంకర్, చీఫ్ ఇంజనీర్ రవీందర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సెక్యూరిటీ, మహిళా సిబ్బందికి దక్కని ప్రమిదలు

హెచ్ఎండీఏలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలిపి దాదాపు 750మంది వరకు ఉండగా, వారికి మట్టి ప్రమిదలను అందించడానికి తెలంగాణ కుమ్మర సంఘానికి ఉపాధికి దోహదపడేవిధంగా హెచ్ఎండీఏ సేకరించింది. అయితే, ఈ మట్టి ప్రమిదల కోసం ఉన్నతస్థాయిలోని కొందరు అధికారులు, ఉద్యోగులు ఒక్కొక్కరు మూడు, నాలుగు తీసుకున్నారు. దాంతో హౌస్ కీపింగ్‌లో పనిచేసే మహిళా సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందికి ఒక్కటి కూడా దక్కలేదు. నిరాశతో వెనుదిరిగారు. లక్షలు, వేలల్లో జీతాలు పొందే వారు కూడా రూ.60 ప్రమిదలకు ఎగబడడం కొసమెరుపు. బిల్డర్లు, కాంట్రాక్టర్లు ఇచ్చే స్వీట్ బాక్స్‌లను కూడా బస్తాలు, బ్యాగ్‌ల్లో మూటకట్టుకొని కార్లలో వేసుకొని కొందరు అధికారులు వెళ్లారని, కనీసం అటెండర్లు, స్వీపర్లకు ఇవ్వలేదని ఆరోపించారు.

భారీగా మద్యం టెండర్లు

● 24 దుకాణాలకు 700 దరఖాస్తులు

అమీర్‌పేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 24 మద్యం దుకాణాలకు శనివారం సాయంత్రం 7 గంటల వరకు 700 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పటేల్ బానోత్ తెలిపారు. టెండర్ల ద్వారా ప్రభుత్వానికి రూ.21 లక్షలు ఆదాయం వచ్చిందని, 23న టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.









పార్టీ కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు

● ఏఐసీసీ సభ్యుడు శక్తిసిన్హా గోహిల్



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ సభ్యుడు శక్తిసిన్హా గోహిల్, పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సింగిరెడ్డి రోహిణ్‌రెడ్డి

బంజారాహిల్స్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఏఐసీసీ సభ్యుడు శక్తిసిన్హాగోహిల్ అన్నారు. కార్యకర్తలు, నాయకులు నిబద్ధతతోనూ, నిజాయితీతోనూ మెలగాలని సూచించారు. బంజారాహిల్స్ రోడ్డునెంబర్.10లోని లేక్ వ్యూ బంజారా ఫంక్షన్ హాల్‌లో శనివారం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్ష పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో ఆయన నూతన అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించారు. డీసీసీ అధ్యక్ష పదవిపై ఆసక్తి ఉన్న వారందరి నుంచి నామినేషన్ల స్వీకరణ పూర్తయిందని తెలిపారు. అనంతరం శక్తిసిన్హాగోహిల్ మాట్లాడుతూ కార్పొరేటర్లు, ముఖ్యనేతలు, కార్యకర్తలు అభిప్రాయాలను వెల్లడించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పి.విజయారెడ్డి, కార్పొరేటర్లు మహాలక్ష్మీరామన్‌గౌడ్, వనం సంగీతా యాదవ్, మాజీ కార్పొరేటర్ భారతీ నాయక్, సీనియర్ నేత మామిడి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్లతో అసభ్యంగా ప్రవర్తించిన కాంగ్రెస్ నేత

డీసీసీ సమావేశంలో పాల్గొన్న మహిళా కార్పొరేటర్లతో ఓ కాంగ్రెస్ నాయకుడు అసభ్యంగా ప్రవర్తించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాగుట్ట ప్రతాప్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ నేత గడ్డం శ్రీనివాస్‌యాదవ్ సమావేశానికి వచ్చారు. అక్కడే ఉన్న వనం సంగీతా యాదవ్ చేయి పట్టుకొని నెట్టివేయడమే కాకుండా అసభ్య పదజాలంతో దూషించాడు. అంతటితో ఆగకుండా అసభ్యంగా తాకడమే కాకుండా, అక్కడే ఉన్న భారతీనాయక్, మహాలక్ష్మితో సైతం అలానే ప్రవర్తించాడు. గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వనం సంగీతయాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మధురానగర్‌లో ఇంటింటి ప్రచారం

ఎర్రగడ్డ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): వెంగళరావు నగర్ డివిజన్ మధురానగర్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీల రాష్ట్ర బంద్.. సామాజిక ఉద్యమానికి నాంది



ఖైరతాబాద్ చౌరస్తాలో నినాదాలు చేస్తున్న కుమారస్వామి, తదితరులు

పంజాగుట్ట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీసీల రాష్ట్ర బంద్.. సామాజిక ఉద్యమానికి నాంది అని బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్, జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి అన్నారు. బీసీ రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం చేపట్టిన బంద్ సందర్భంగా జేఏసీ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ వద్ద నుంచి ఖైరతాబాద్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించారు. ఖైరతాబాద్ చౌరస్తా నుంచి హైటెక్ సిటీ దాకా బీసీ జేఏసీ నేతలు కార్లతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అంబేడ్కర్ ఇచ్చిన ఓటు అనే వజ్రాయుధంతో మన నుదుటి రాతను మనమే మార్చుకోవాలని, 'బీసీల ఓటు బీసీకే' అనే నినాదాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర, జాతీయస్థాయికి వ్యాప్తి చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వంపై రిజర్వేషన్ల అమలు బాధ్యత

42 శాతం బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో అమలు చేయాల్సిన బాధ్యత రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే ఉందని బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. రాష్ట్ర బంద్‌లో భాగంగా ఖైరతాబాద్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం నర్సింహ యాదవ్, బీసీ అధ్యయన వేదిక అధ్యక్షుడు ఎం.మారుతి ప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని బీసీ సమాజం పట్ల అన్ని రాజకీయ శక్తులు అనుకూలంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం రహస్య ఎజెండాతో అన్యాయం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో వెంకటేష్‌గౌడ్, టీసీ శ్రవణ్ కుమార్, రుక్మిణి, రేణుక, మోహన్ గౌడ్, రమేష్, శ్రీనివాస్, రఘు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బంద్ సందర్భంగా గొడవ

ఖైరతాబాద్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌లో బీసీ బంద్ పాక్షికంగా జరిగింది. కొందరు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేయగా చిన్న వ్యాపారాలు, హోటళ్లు, సినిమాహాళ్లు యధావిధిగా నడిచాయి. బంజారాహిల్స్ లోని బికనేర్ వాలా మిఠాయి దుకాణం తెరచి ఉంచడంతో బీసీ నాయకులు అక్కడకు వచ్చి మూసివేయాలని సిబ్బందిని కోరారు. ఈ క్రమంలో దుకాణంలో ఉన్న ఒక వినియోగదారుడితో నాయకులు దురుసుగా ప్రవర్తించారంటూ ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు వినియోగదారుడిని, దుకాణం సిబ్బందిని, బీసీ నాయకులను రప్పించి విచారణ చేశారు. పరస్పరం అంగీకారం కుదుర్చుకొని ఫిర్యాదు వెనక్కి తీసుకున్నాడని పోలీసులు తెలిపారు.

ఆర్ఎల్‌డీ పార్టీ అభ్యర్థిగా మీర్జా షఫియుల్లా బేగ్



రథయాత్ర పోస్టర్ ఆవిష్కరిస్తున్న దిలీప్ కుమార్, నాయకులు

పంజాగుట్ట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్నామని రాష్ట్రీయ లోక్ దళ్(ఆర్ఎల్‌డీ) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పార్టీ అభ్యర్థిగా మీర్జా షఫియుల్లా బేగ్ పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా గత, ప్రస్తుత ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ ఈనెల 23న గన్‌పార్క్ వద్ద నుంచి చేపట్టనున్న రథయాత్ర పోస్టర్‌ను ఆయన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఎన్నికల సంఘం తమ పార్టీకి కేటాయించిన హ్యాండ్ పంప్ గుర్తుతో పోటీ చేస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ యువతను స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేయాలని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముద్దం మల్లేశ్, సుధాకర్, పార్టీ నాయకులు గిరి కుంది, రిషబ్ జైన్,ఓంకార్‌గౌడ్, సిద్దం కుమార్, నరసింహారావు, బీరప్ప, గ్రేటర్ అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ అభ్యర్థి మీర్జా షఫియుల్లా బేగ్ పాల్గొన్నారు.

న్యాయవాదికి ఉప ఎన్నిక బాధ్యతలు



మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావును కలిసిన హైకోర్టు న్యాయవాది దీప్తినాగేందర్‌గౌడ్

బంజారాహిల్స్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా సోమాజిగూడ డివిజన్ బీఆర్ఎస్ బాధ్యతలను హైకోర్టు న్యాయవాది దీప్తినాగేందర్‌గౌడ్‌కు అప్పగించారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో ఆమె బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావును కలిశారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ సూచించారు. న్యాయవాదులను, విద్యావంతులకు ఒకతాటి మీదకు తీసుకురావాలని సూచించారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

ఖైరతాబాద్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై గంజాయిని తరలిస్తున్న ఇద్దరు యువకులను ఖైరతాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 1.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ శృత్యానాయక్ తండాకు చెందిన రాథోడ్ శ్రీనివాస్ అలియాస్ శ్రీను(23) డబ్బుల కోసం గంజాయి విక్రయిస్తుంటాడు. శనివారం రామోజీ ఫిల్మ్‌సిటీ సమీపంలో ఆకాష్ నుంచి 1.253 కిలోల గంజాయిని కొనుగోలు చేశాడు. చందానగర్ వేమన కాలనీకి చెందిన మిత్రుడు జాదవ్ సురేష్ అలియాస్ సూర్య(22)తో కలిసి బైక్‌పై వస్తుండగా ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య చౌరస్తాలో పోలీసులు పట్టుకున్నారు. గంజాయితోపాటు బైక్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఆకాశ్ కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

నిమ్స్‌లో ఎలక్ట్రికల్ ద్విచక్రవాహనం దగ్ధం

నిమ్స్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రిలో పార్క్ చేసిన ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనం దగ్ధమైంది. నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న బాలచందర్ శనివారం ఉదయం విధులకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనంపై వచ్చాడు. స్టాఫ్ పార్కింగ్‌లో బైక్‌ను పార్క్ చేసి వెళ్లి పోయాడు. సుమారు 10 గంటల సమయంలో వాహనం నుంచి అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. దాంతో అక్కడున్న సెక్యూరిటీ సిబ్బంది ఆ వాహనాన్ని కొంతదూరం లాగి మంటలను ఆర్పారు.

హనుమాన్ ఆలయ పాలకమండలి నియామకం

అమీర్‌పేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట హనుమాన్ ఆలయం పాలకమండలిని నియమిస్తూ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఉత్తర్వు జారీ చేశారు. ఆలయ ట్రస్టీ సభ్యులుగా గుడిగె సత్యనారాయణ యాదవ్, అశోక్‌చారి, మణీష్ జైన్, డప్పు కృష్ణ, శ్రీనివాస్‌రావు, మంకంటి అనిత, కాసాని శ్రీశైలంగౌడ్, ముద్దికొండ శ్రీనివాస్, గుగులోతు శోభ, దేవీబాయి, సురవి హరిశంకర్‌గౌడ్‌తో పాటు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ శర్మను నియమించారు. నూతన పాలక మండలి సభ్యులు గత శుక్రవారమే ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉండగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోడ్ నేపథ్యంలో వాయిదా పడింది.

అవయవ దానం

నిమ్స్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఒకరి అవయవదానంతో వైద్యులు మరో నలుగురికి ప్రాణం పోశారు. రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం కమలానగర్‌కు చెందిన ఎం.జనార్దన్‌రెడ్డి(58) ఈనెల 15న అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. కుటుంబసభ్యులు స్థానిక ఆస్పత్రిలో చేర్పించారు. 17వ తేదీన బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జీవన్‌దాన్ వైద్యులు జనార్దన్‌రెడ్డి భార్య పుష్పమ్మకు అవయవదానంపై అవగాహన కల్పించారు. అందుకు ఆమె అంగీకరించడంతో రెండు కిడ్నీలు, రెండు కార్నియాస్ సేకరించి నలుగురికి ప్రాణదానం చేశారు.

తెలంగాణ భూ రక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శివశంకర్

ఎర్రగడ్డ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ భూ రక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎర్రగడ్డకు చెందిన ఎస్.శివశంకర్ నియమితులయ్యారు. ఈ మేరకు సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య శనివారం నియామకపత్రం అందజేశారు. సంతోష్ కుమార్, యశ్వంత్, నరేష్, శంకర్ పాల్గొన్నారు.











లష్కర్‌లో బీసీ బంద్

కొన్నిచోట్ల ప్రశాంతం, పాక్షికం

- డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- వ్యాపార సముదాయాలను మూసివేయించిన నేతలు
- బంద్‌లో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు



రేతిఫైల్ వద్ద నిరసనలో పాల్గొన్న మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే శ్రీగణేశ్



అడ్డగుట్ట పెట్రోల్ బంకు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి



బీసీ బంద్‌లో భాగంగా బోయినపల్లి వద్ద నిరసన తెలుపుతున్న జంపన ప్రతాప్‌తో వివిధ పార్టీల నాయకులు



వారాసిగూడలో షాపులను బంద్ చేయిస్తున్న కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ తదితరులు



వారాసిగూడ చౌరస్తాలో బందోబస్తును నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్లు అనుదీప్, మధుసూదన్‌రెడ్డి తదితరులు

రెజిమెంటల్‌బజార్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల వల్లే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు నిలిచిపోయిందని మంత్రి కొండ సురేఖ ఆరోపించారు. శనివారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీతో పాటు రాజకీయ పార్టీలు బంద్‌కు పిలుపునివ్వడంతో సికింద్రాబాద్ రేతిఫైల్ బస్‌స్టేషన్ వద్ద కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో మంత్రి కొండ సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉండి బీసీ బిల్లును ఆమోదించకుండా బీజేపీ పార్టీ డ్రామా ఆడుతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో..

రెజిమెంటల్‌బజార్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బీసీ జెఏసీ, రాజకీయ పార్టీలు బందుకు పిలుపునివ్వడంతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంతం బోసిపోయింది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మెట్రో స్టేషన్‌లో దిగిన ప్రయాణీకులు ఆటోలలో గమ్య స్థానాలకు వెళ్లారు. సికింద్రాబాద్ స్టేషన్ రోడ్డులో ఎమ్మెల్యే శ్రీ గణేష్ షాపుల యాజమానులను మూసివేసి బందుకు సహకరించాలని కోరారు. సెట్విన్ బస్సులు నడిచినప్పటికి ప్రయాణికుల అంత అంత మాత్రమే కనిపించారు.

అడ్డగుట్టలో..

అడ్డగుట్ట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు పరచాల్సిందేనని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి డిమాండు చేశారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు ఆదేశాల మేరకు శనివారం అడ్డగుట్ట డివిజన్‌లోని శాంతినగర్ నుంచి అడ్డగుట్ట పెట్రోల్ బంకు వరకు వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలతో ర్యాలీగా చేరుకుని పెట్రోల్ బంకు వద్ద రెండు గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్కా మధు, సత్తయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వడ్లూరి రవి, నక్కా రాజు యాదవ్, భాగ్యదాసరి శ్రీనివాస్, ఎల్లయ్య, అమర్, మోహన్, కైరంకొండ యాదగిరి, నేతల రమేష్, శ్రీరాంనాయక్, రామస్వామిలు పాల్గొన్నారు.

బోయినపల్లిలో..

బోయినపల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి సెంటర్ పాయింట్, డైమాండ్ పాయింట్ ప్రాంతాల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. న్యూ బోయినపల్లి అంబేడ్కర్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీసీ నాయకులతో కలిసి షాపులు బంద్ చేయించారు. వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు ప్రభుగుప్తా, అరుణ్ యాదవ్, బండి శ్రీనివాస్, సాయిబాబ యాదవ్, కరణ్ సింగ్ సత్యనారాయణ, యాదగిరి, మధు, ముఖేష్ యాదవ్, వరప్రసాద్, వాసుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిలకలగూడ, వారాసిగూడ..

బౌద్ధనగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని శనివారం తలపెట్టిన బీసీల బంద్ పాక్షికంగా జరిగింది. చిలకలగూడ, వారాసిగూడ పోలీస్‌స్టేషన్ల పరిధిలో శనివారం స్థానిక కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ నాయకులతో కలిసి తెరిచి ఉన్న దుకాణాలు, స్కూల్స్, కాలేజీలను బంద్ చేయించారు. ఆర్టీసీ బస్సులు తిరగకపోవటంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. ఆటోలు, ఇతర వాహనాలను ఆశ్రయించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, నాయకులు సంజీవముదిరాజ్, సుంకు రామచందర్, బెజ్జంకి రాజేశ్, గంగాపురం ఆంజనేయులు, శ్రీకాంత్, బచ్చు విజయ్, కన్నా, భరత్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు. ఇన్‌స్పెక్టర్లు అనుదీప్(చిలకలగూడ), మధుసూదన్‌రెడ్డి(వారాసిగూడ) పర్యవేక్షణలో ఎస్సైలు రవికుమార్, సుధాకర్, రామచంద్రారెడ్డి, సిబ్బంది తదితరులు బందోబస్తును నిర్వహించారు.

రాంగోపాల్‌పేట్‌లో..

రాంగోపాల్‌పేట్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : బీసీల పాపం బీజేపీకి తప్పక తగులుతుందని సనత్‌నగర్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్ అన్నారు. బంద్ పిలుపు మేరకు సనత్‌నగర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ శనివారం సికింద్రాబాద్ ప్యారడైజ్ హోటల్ వద్ద ఆ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాల్ సుదాం, సనత్‌నగర్ నియోజకవర్గ వివిధ డివిజన్ల మహిళా అధ్యక్షురాళ్లు శీలం జయ ముదిరాజ్, కమ్మర్, రాజేశ్వరి, శ్రీకాంత్ చారి, ఎంపి సునీల్, నజీర్, పాండు గౌడ్, రఘు ముదిరాజ్, విన్ను, రఘు యాదవ్, జై కృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెట్టుగూడలో..

చిలకలగూడ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీసీల రిజర్వేషన్‌కి మద్దతుగా తలపెట్టిన బంద్ మెట్టుగూడలో శనివారం పాక్షికంగా ముగిసింది. వ్యాపార, వాణిజ్య సముదాయాలు మధ్యాహ్నం నుంచి తెరుచుకున్నాయి. ప్రయివేటు పాఠశాలను వివిధ పార్టీల కార్యకర్తలు మూసివేయించారు. దూద్‌బావిలోని ప్రాథమిక పాఠశాలలో క్లాసులు ప్రశాంతంగా నిర్వహించారు. బంద్ పాక్షికంగా, ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముగిసింది.



ప్యారడైజ్ చౌరస్తా వద్ద బంద్‌కు మద్దతుగా నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



షాపులను మూసివేయాలని కోరుతున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్, కాంగ్రెస్ నాయకులు



బంద్‌కు మద్దతుగా రాణిగంజ్ డిపో నుంచి బస్సులు బయటకు రాకుండా నిరసన వ్యక్తం చేస్తున్న డిపో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్, ఆర్టీసీ సిబ్బంది



కరుణాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

బీజేపీ నాయకులకు పరామర్శ : కిషన్‌రెడ్డి

బౌద్ధనగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండి డివిజన్‌లో అనారోగ్యం బారిన పడిన పలువురు నాయకులను శనివారం కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి పరామర్శించారు. సీతాఫల్‌మండి మేడిబావికి చెందిన బీజేపీ నాయకుడు అల్లాడి కరుణాకర్ ఇటీవల గుండెకు స్టంట్ పడింది. కిషన్‌రెడ్డి కరుణాకర్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా బీదలబస్తీలో ఉంటున్న ముఠా గణేశ్ హార్ట్ సర్జరీ కావటంతో అతడి ఇంటికి వెళ్లిన కిషన్‌రెడ్డి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్, నాయకులు హాజీపాషా, రమేష్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బంద్‌లో పాల్గొన్న బీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ పార్టీలకు చెందిన నాయకులు

బంద్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ

తార్నాక, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ తలపెట్టిన బంద్‌లో భాగంగా పార్టీలకు అతీతంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ పార్టీలకు చెందిన నాయకులు శనివారం లాలాపేట్ నుంచి తార్నాక చౌరాస్తా వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం తార్నాక చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సునీల్ ముదిరాజ్, నాగేశ్వర్ గౌడ్, మల్లిఖార్జున్, నాగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రహ్మాజీ, ప్రవీణ్ లాల్, సురేష్, టీడీపీ నాయకులు జీఎం రమేష్ పాల్గొన్నారు.

సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి

నాగులూరి సాయిబాబా దరఖాస్తు

బౌద్ధనగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి చిలకలగూడకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాగులూరి సాయిబాబా దరఖాస్తు సమర్పించారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం గాంధీభవన్‌లో ఆల్‌ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్ష పదవీ నియామక ఇన్‌చార్జి సీపీ జోషిని కలిసి సాయిబాబా తన ప్రొఫైల్‌ను అందజేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యకలాపాలు, క్షేత్రస్థాయిలో పార్టీని బలపరచటంపై చర్చించారు. సికింద్రాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు సహకారమందిస్తామని, పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులకు ప్రాధాన్యం ఇస్తామని సాయిబాబా తెలిపారు.



సీపీ జోషిని కలిసి దరఖాస్తును సమర్పిస్తున్న నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాగులూరి సాయిబాబా



రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ

పండుగ వేళ రైల్వే స్టేషన్‌లో పెరుగుతున్న రద్దీ

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : తెల్లారితే దీపావళి పండుగ సందర్భంగా ఊర్లకు వెళ్లే ప్రయాణికులతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కిక్కిరిసిపోయింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి కాగజ్‌నగర్ ఖాజీపేట్ మీదుగా విజయవాడ వైపునకు వెళ్లే ప్యాసింజర్లు, ఎక్స్‌ప్రెస్ రైళ్లకు విపరీతమైన రద్దీ ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఇతర రాష్ట్రాల నుంచి నగరానికి వలస వచ్చిన నగరంలో పనిచేస్తున్న కార్మికులకు రెండు మూడు రోజులు సెలవు రావడంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో సాయంత్రం రద్దీ కనిపించింది. రైల్వేస్టేషన్‌లో రద్దీ పెరగడంతో సికింద్రాబాద్ ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

విద్యార్థిని అభినందించిన మందకృష్ణ మాదిగ

అడ్డగుట్ట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ ప్రవేశపరీక్షలో 10వ ర్యాంక్ సాధించిన గుడ్డి పొచగల్ల నిశాంత్ కుమార్‌ను శనివారం ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆయన నివాసంలో అభినందించారు. ఓయూలోని ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ విభాగంలో ఎస్సీ వర్గీకరణ తోనే తనకు సీటు వచ్చిందని నిశాంత్ సంతోషం వ్యక్తం చేశారు. మంద కృష్ణ మాదిగ ఆ విద్యార్థిని ఘనంగా శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.



పీహెచ్‌డీ విద్యార్థిని అభినందిస్తున్న మందకృష్ణ మాదిగ

నేడు శివ రహస్యమ్ గ్రంథావిష్కరణ

చిలకలగూడ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రుషిపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ రచన శివ రహస్యమ్ గ్రంథావిష్కరణకు అన్ని ఏర్పాట్లు గావించినట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పద్మారావునగర్, స్కందగిరి కల్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం 6గంటలకు నిర్వహించే కార్యక్రమంలో సభాధ్యక్షత భాగవత విరించి డా.టి.వి.నారాయణరావు, ముఖ్యఅతిథిగా కాంచి కామకోటి పీఠం శ్రీకార్యం చల్లా సుబ్రమణ్యశాస్త్రి, గౌరవఅతిథిగా ఎల్.వి.సుబ్రమణ్యం, మాజీ ఐఏఎస్, సంస్కృత పరిషత్ నిర్దేశకులు భారతీయ విద్యా విభూతి ఆచార్య పెన్నా మధుసూధన్ విచ్చేయనున్నట్లు తెలిపారు. అనంతరం రచయిత న్యాయపదం(సంస్కృత న్యాయాల విశ్లేషణ) పుస్తకావిష్కరణకు సాహితీ ప్రియులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరుతున్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి



లక్ష్మణ్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : రైలు పట్టాలు దాటుతున్న ఓ వ్యక్తిని రైలు ఢీకొనగా బలమైన గాయాలతో అక్కడికక్కడే మరణించిన ఘటన అమ్ముగూడ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం నేరేడ్‌మెట్ అంజయ్య కాలనీ ప్రాంతానికి చెందిన ఎం.లక్ష్మణ్(45) కూలి పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి మౌలాలి - అమ్ముగూడ రైల్వే స్టేషన్ సమీపంలో పని నుంచి ఇంటికి వస్తున్న క్రమంలో రైలు పట్టాలు దాటుతున్న లక్ష్మణ్‌ను ఎంఎంటీఎస్ రైలు ఢీకొనగా బలమైన గాయాలతో అక్కడికక్కడ మరణించాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

బస్సుల కోసం ఎదురుచూపులు



ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు



బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

మారేడుపల్లి, అక్టోబరు 18, (ఆంధ్రజ్యోతి): బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు, ఎకెట్‌కు చెందిన సిటీ బస్సులు డిపోల నుంచి బయటికి రాకుండా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో శనివారం తెల్లవారు జామున బస్‌స్టేషన్‌కు చేరుకున్న ప్రయాణికులు బస్సుల రాకకై ఎదురుచూపులు చూశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రయాణికులు బస్సులు నడిచే అవకాశం కనిపించకపోవడంతో ప్రైవేటు వాహనాల్లో డబుల్ చార్జీలు చెల్లించి వెళ్లడం కనిపించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో జూబ్లీ బస్‌స్టేషన్‌కు బస్సుల రాకపోకలు జరిగాయి.

దీంతో ప్రయాణికులు ఒక కింత ఊపిరిపిల్చుకున్నారు. పండుగ ముందు బంద్ పేరిట ధర్నాలు చేయడం ఇబ్బంది కలిగించడమేనని ప్రయాణికులు ఆరోపించారు.

సీసీ కెమెరా మైక్ అనౌన్స్‌మెంట్ ప్రారంభం

మల్కాజిగిరి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లోని తిరుమల నగర్‌లో కార్పొరేటర్ ప్రేంకుమార్ కాలనీ ప్రజల కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాతో పాటు మైక్ అనౌన్స్‌మెంట్‌ను కార్పొరేటర్ ప్రేంకుమార్‌తో కలిసి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు శనివారం ప్రారంభించారు, జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగం అధికారులు సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు. చెత్తను ఇక్కడ వేయరాదని చెత్తవేస్తే జరిమానా వడుతుందంటూ సీసీ కెమెరాలో మీరు కన్పిస్తున్నారంటూ అనౌన్స్ మెంట్ మైక్‌తో పాటు ఉన్న సీసీ కెమెరా వల్ల కాలనీలో చెత్తచెదారాలు వేయకుండా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ఎవరి చెత్తను వారు చెత్త ఆటో రిక్షాలకు ఇచ్చి కాలనీ పరిశుభ్రతను కాపాడాలని విజ్ఞప్తిచేశారు.

ఎంబీఏ విద్యార్థులకు ఓరియంటేషన్ సదస్సు

రాంనగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎంబీఏ చదివిన విద్యార్థులకు మేనేజ్‌మెంట్ టెక్నాలజీ, పరిశ్రమ రంగాల్లో మంచి అవకాశాలు ఉంటాయని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని పలువురు ప్రముఖులు సూచించారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్.అంబేద్క ర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఎంబీఏ నూత న విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం, కజకిస్తాన్‌కు చెందిన నార్జోస్ యూనివర్సిటీతో ఎంవోయూ ఒప్పందం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ అంజన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల సీఈవో లింబాద్రీ, విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ సరోజ, ప్రొఫెసర్ శ్రీరాములు మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ విద్యా సంస్థల విద్యా



ఎంవోయూ ఒప్పందం కుదుర్చుకుంటున్న డాక్టర్ సరోజ, సీఈవో లింబాద్రీ

విద్యార్థులు పఠనాభిలాష పెంపొందించుకోవాలి

తిరుమలగిరి అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): చదువు అంటే కేవలం పాఠ్య పుస్తకాలు అన్నదే కాదు మనం పరిశీలించే ప్రతీ విషయం కూడా చదువుగానే భావించాలని, పఠనాభిలాష పెంపొందించుకోవాలని డాక్టర్ ప్రత్తిపాక మోహన్ అన్నారు. శనివారం తిరుమలగిరి లాల్‌బజార్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సేకరించి రాసిన కొన్ని కథలను కథామంజరి అనే పుస్తక రూపంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ వీరలక్ష్మీ మాట్లాడుతూ పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించడానికి కథలు చదవడం అవసరమని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భరద్వాజ, పూర్వ ప్రధానోపాధ్యాయులు రమణమూర్తి విద్యార్థులను అభినందించారు. సేకరణ కథలు అందించిన 53 విద్యార్థులకు ప్రశంసాపత్రాలను ముఖ్య అతిథి, విశిష్ట అతిథుల చేతుల మీదుగా వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. తెలుగు ఉపాధ్యాయుడు డా.ఆర్ కృష్ణమూర్తి, శాస్త్రుల శ్రీనాథశర్మలు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సాహించడానికి, వారిలో పఠనాసక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం చేశామని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో బడి పిల్లలతో సేకరణ కథలు కథామంజరి పేరుతో రావడం ప్రథమమని చెప్పారు. అనంతరం పుస్తకావిష్కర్త, ముఖ్యఅతిథి డా.పత్తిపాక మోహన్‌ను శాలువాతో పుష్పగుచ్ఛంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, రమణమూర్తి, వీరలక్ష్మి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ తిరుమలగిరి సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భరద్వాజకి కూడా సత్కారం జరిగింది.



విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

వందే భారత్ రూపకర్తకు సత్కారం

చిలకలగూడ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్, మెట్టుగూడ రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో శనివారం ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే ఆఫీసర్స్ అసోసియేషన్ 132వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ మాజీ జనరల్ మేనేజర్, డాక్టర్. రాజాగొందన్ మాట్లాడుతూ భారతీయ రైల్వే ప్రగతిపథంలో పయనించడానికి ఎంతో మంది ఇంజనీర్లు, కార్మికులు, ఉద్యోగుల కృషి వల్ల సాధ్యమవుతుందని, వందే భారత్ రైలురూప కల్పనలో విశేష కృషి చేసిన సుధాంశు మణిని అభినందిస్తూ, ఆయన కృషికి గుర్తింపుకు గాను పద్మశ్రీతో సత్కరించాలని కోరారు. అనంతరం రైల్వే ఆఫీసర్స్ క్లబ్ ప్రతినిధులు సుధాంశును శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ సుధాంశ్ మణి మాట్లాడుతూ 18నెలల కాలంలో కార్మికులు, ఉద్యోగుల అంకిత భావం, కృషి, పట్టుదలతో వందేభారత్ రైలు రూపకల్పన సాధ్యమైందని తెలిపారు. సభాధ్యక్షతను ఎ.వెంకటేశ్వర్ నిర్వహించగా, కార్యక్రమంలో అసోసియేషన్ మాజీ డైరెక్టర్ సి.హెచ్.మోహన్, మదన్ మోహన్, మల్యాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



అక్రమంగా నిల్వ చేసిన ఇంజెక్షన్లు, నిందితులను చూపుతున్న తీసుకున్న డ్రగ్ కంట్రోలర్ అధికారులు

నామాలగుండులో డ్రగ్ కంట్రోలర్ అధికారులు దాడులు

బౌద్ధనగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నామాలగుండులో ఓ మెడికల్ వ్యాపారి ఇంటిపై శనివారం డ్రగ్ కంట్రోలర్ అధికారులు దాడులు చేశారు. సికింద్రాబాద్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గోవిందసింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో మెడికల్ వ్యాపారి ఎం.నరేష్ ఇంటిపై సిబ్బంది దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ చేసిన మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను స్వాధీనం చేసుకున్నారు. బాడీ పెరగటానికి టెర్మిన్ ఇంజెక్షన్లు, టెర్మివా ఇంజెక్షన్లను జిమ్‌కు వెళ్లేవారికి విక్రయిస్తున్నారని, త్వరగా బాడీ బిల్డప్ చేసుకోవటానికి యువత అత్యాశతో వీటికి అలవాటు పడుతున్నారని అన్నారు. ఈ ఇంజెక్షన్లు వినియోగించే వారికి గుండెపోటు వచ్చే అవకాశముందని, వీటి ఉపయోగం వల్ల మరణాల సంఖ్య పెరిగిందని తెలిపారు. యువత ఈ ఇంజెక్షన్లు వాడి ప్రాణాలకు మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. వ్యాపారితో మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.



నాట్య ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థినులు

లక్ష్మీనారాయణుడికి అఖండ్ గుంగ్రూనాథ్ పేరిట నృత్యసేవ

రాంగోపాల్‌పేట్, అక్టోబర్ 18 (ఆంధ్రజ్యోతి) : శ్రీలక్ష్మీనారాయణుడికి అఖండ్ గుంగ్రూనాథ్ పేరిట నృత్యసేవ ద్వార తమ భక్తి చాటుకున్నారు నృత్య కళాకారిణిలు. మారేడుపల్లికి చెందిన 90 మంది విద్యార్థినులు శనివారం సికింద్రాబాద్ జనరల్ బజార్‌లోని శ్రీలక్ష్మీనారాయణ దేవస్థానంలో అఖండ్ గుంగ్రూనాథ్ పేరిట నృత్యసేవ నిర్వహించారు. ఈ సేవ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగింది.